When I find my body and spirit is not all that harmonious I made it a habit to go through my album of photos of Rev. Babuji Maharaj: instantly I always find that the shadows get dissolved into the splendorous light. Many a night I find the dawn coming by when I have not yet closed my eyes. That moment which reminds me of my duty to offer prayer is a great moment of happiness as the yellow rays that peep through the ventilator soothen me with its caresses. This classical music of unearthly silence that wakes us up in the dawn, Ushas, to be with our Lord and hear the soul soothing messages of the Master is the most enviable happiness we have and is always something to share with all. What makes us happy? It is the memory of our Master who is near most in our heart. His remembrance bubbles up in our heart which certainly helps to heal anything that comes by and might bother us. More than anything it will help our consciousness to be more transparent for the activity of the Divine to shine through us. Happiness consists in the awareness of the activity of Master in our hearts and we should know that

such is the constitution of our nature. The awareness of the Master in our heart is a running stream and not a stagnant pool.

Even as children we should share what we know. True happiness we derive in the conscious awareness of the Master is something to be shared without any hesitation. Truth has to be revealed. This is the true joy of life. Our purpose of life is to spread the Master’s message of happiness and joy. We need to recognize ourselves as beings of a divine force instead of a feverish and selfish clod of ailments and grieving senses complaining that the world will not devote itself to making us happy. I am of the conviction that my life belongs to the whole humanity and that as long as I live it is my privilege to do for it whatever I can. Such shall be in all seekers of Oneness with Master. He said he belongs to the whole of humanity and when we merge in him it shall be so with us too. We should be ready to be thoroughly used up when we die. For the harder we work, the more we live. Life is no brief candle to us. Life in the Master is a sort of splendid torch which we have got to hold up for the moment, and make it burn as brightly as possible before handing it on to future generations.
Pranams

# 8. Power of Viveka and dawning of Vairagya

-Spandana.A

**Following is my understanding:**

As we are aware that everything in life; people, situations, materials, ideas, notions, and our own physical self is constantly changing and temporary in nature. Everything and everyone come to us based on our karma and stays as long as there is a karmic account with them. Since we attach to people or event based on our perceptions or notions, we create likes and dislikes due to which we suffer, we are suffering our own notions which are not real and even our notions are also constantly changing. We have created numerous notions based on our life experiences, environment, upbringing, and people we associated with. And we are always viewing things and creating our own set of right and wrong based on our notions. Based on our set of right and wrong we judge others or situations and spend a good deal of time and effort in changing others or external situations to suit our notions and we never succeed as everything is

constantly changing including our own unreal idea about self. All of which is leading to constant disappointment and frustration. We are trying to be happy making efforts in the wrong direction. It is like expecting an apple from an orange tree, not realizing that it is not an apple tree. Every time the tree gives us an orange, we are disappointed, and we make unnecessary effort in trying to get somehow an apple from an orange tree, not realizing the true nature of the things. Similarly, the moment, we identify ourselves with our unreal ideas about our self, we are bound to suffer, because that is not who we are, and out of ignorance we make endless effort trying to maintain the false identity we have created. It requires enormous amounts of effort to pretend and maintain our false identity of being separate from Divine. First, out of ignorance we feel we are a separate being, second, we identify ourselves with ever changing things like profession, status, money etc. and then we struggle to achieve, maintain, and protect that false notion that we have created about who we are and How life should be. It will become a continuous meaningless struggle without any end to it, at the cost of peace we are trying to preserve the false identity which does not exist in first place. As anything other than Divine we identify with, is constantly changing in nature, due to which we will be forced to suffer. Just like telling a lie requires lot of effort

to maintain it versus speaking the truth requires no effort to maintain as it is what it is. Similarly, being our true self (i.e., being one with Master's consciousness) gives us the experience of being at ease and content.

As Pujya Sir mentions that "All our actions are due to the various relationships we have developed and are motivated by our ahankara (feeling of me) and mamakara (feeling of mine). They have an Ego which tries to control, seeks security and freedom, and is motivated by the desire to have a good health or wellbeing."[Seminar: whatever act you do]. Which I understand is because we believe we are separate from God, which is the main problem that creates an insecure feeling within, just like a baby if separated from Mother would cry out of fear even if there were no reason. As the time passed, we have lost the memory of being separated and only the insecure feeling is felt all the time, due to which we are trying to feel secure externally by believing everything as stable and permanent and even try to possess, which kind of gives us a temporary comfort and feeling of safety. As this idea is not real, life events (such as losing a loved one's) teach us the temporary nature of life and how meaningless our efforts were in possessing and at that time we feel lost and suffer immensely as we believed the opposite. Such life events push us in the direction to know the reality.

Now the silence that is imperienced during meditation gives as a taste of the freedom where there is no idea about self, the boundless freedom that we imperience motivates us to crave for the real. The Secure, content, happy feeling is experience within, without any dependency on the external things which leaves us in wonder. More such experiences of silence give us courage to let go of all the superficial desires and attachments to the false identity of our self with ease. As a result, we will be able to handle every situation objectively with much more sanity. And naturally all our actions will be motivated in the direction that leads us towards our goal, our goal to be one with Divine and we automatically begin to restrain from everything that leads us away from Master as we crave more to be one with Master. Master's company is what we start enjoying the most and everything else loses its significance. As Rev.Master says: "Retaining the remembrance of God at all times, engenders in us a deep attachment to the Divine and leads to the state in which love for Him develops and overflows. Gradually through this, devotion attains its full form."[SDG:128]. As our heart craves more to be in Master's company all the time, feeling His deep presence within all along, it becomes easy and natural to let go of all our superficial ideas, notions, desires, feelings, emotions, and attachments to our false identity. The courage and wisdom

that we get to let go of all the superficial things with every increasing awareness of His presence felt deep within our Hearts is what I understand as power of Viveka and dawning of Vairagya.

**Universal love, the very fundamental basis of religion having disappeared altogether, the religion which was generally considered to be a link between man and God has now become a barrier instead. God is not to be found within the fold of a particular religion or sect. He is not confined within certain forms or rituals nor is he to be traced out from within the scriptures. Him we have to seek for in the innermost core of our heart.**

\- **Pujya Sri Ramchandraji Maharaj**

# 9. రాజయోగము

**- పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్**

రాజయోగము మాత్రమే మానవుని ఆధ్యాత్మికముగా అత్యున్నత స్థితికి తీసుకొనిపోగలదు గాని మరియే యితర మార్గములు లేవు.

1. శ్రీ రామచంద్ర రాజయోగమనగా నేమి?

జ. మనలోగల రాజలక్షణము ఆలోచనయే. ఆదియే క్రమముగా అభివృద్ధి చెంది, మనలను మన గమ్యస్థానమునకు నడిపించును. ఆత్మప్రాప్తిని లేక ఈశ్వర ప్రాప్తిని సాధించుటకు మహర్షులు, యోగులచే అనుసరింపబడిన రాజయోగము ఒక ప్రాచీన శాస్త్రమైయున్నది. రామాయణకాలమునకు చాలా కాలము పూర్వమే భారతదేశములో ఈ పద్ధతి వ్యాపించియున్నది. సూర్యవంశజుడైన దశరథ మహారాజునకు 72 తరముల ముందు జీవించిన ఒక మహర్షిచే మొదటిసారి అది ప్రవేశపెట్టబడినది. వారు కేంద్రస్థానము (Central Region) లో ఈదుచు కేంద్రమునకే చాలా వరకు అనుసంధానము కలిగి వున్నారు. వారి స్థితి ఇప్పుడు ప్రకృతి ఆదేశానుసారము మార్పు కొరకు కృషి చేయుచున్న విశిష్టమూర్తిమత్వము యొక్క స్థితిని పోలియున్నది. వారు ఈ ప్రపంచము యొక్క నిజస్థితిని, దాని ఆవిర్భావమునకు కారణమైన శక్తిని కనుగొనిరి.

కేంద్రమునకు క్రింది భాగమునుండి కలిగిన శక్తియొక్క చలనమే ప్రస్తుత ప్రపంచావిర్భావమునకు కారణమని తెలిసికొనిరి. ఆ చైతన్యవంతమైన ఆలోచనయే వేరే మాటలలో చెప్పవలెనన్న "ఉపాదాన కారణము' లేదా "క్షోభ' అని పిలువబడును. అది శక్తియొక్క ఫలితము. అది మానవునిలోని ఆలోచనా శక్తికి సామ్యమైనది. వారు అపుడు ఈ ఆలోచనా శక్తిని ఉపయోగించి పనిచేయుట మొదలిడి, దాని సహాయముతో శిక్షణ యిచ్చుట ప్రారంభించిరి. అదియే యోగములకు రాజైన రాజయోగమునకు ఆధారము.

శ్రీ రామచంద్ర రాజయోగము, నా గురువర్యుల అనుభవముపై ఆధారపడి, మార్పు చేయబడిన రాజయోగము.

2. మీరు శ్రీరామచంద్ర రాజయోగము మార్పుచేయబడిన రాజయోగమని చెప్పినారు? అది రాజయోగమునకు ఏ విధముగా భిన్నమైనది?

జ. అది భిన్నమైనది కాదు. అది నా గురువర్యుల అనుభవముపై ఆదారపడినది. అందరు చెప్పేవిధముగా "కొత్త సీసాలో పాత సారా'.

3. శ్రీ రామచంద్ర రాజయోగములోని ప్రత్యేకత ప్రాణాహుతి అని మీరు చెప్పారు. ప్రాణాహుతి అంటే ఏమిటి? అది ఏవిధముగా పనిచేస్తుది?

జ..  మీరు పరీక్షించినచో అది అద్భుతములు చేయును.  అది, మానవునిలో మార్పు తెచ్చుటకు ఉపయోగించు దివ్యశక్తి.  మానవునిలో మార్పు ప్రాణాహుతి యొక్క ఫలితము.

4.  అన్ని పద్ధతులు మంచివేనా?

జ.  సరే, అన్ని మంచివే కావచ్చును. కాని నేను మీకు పాలు మంచివేనని చెబుతాను.  కాని కొంతమందికి అవి భేదులు కలుగజేస్తాయి. అందువల్ల వారు దానిని మానుకోవాలి.

5.  తత్వవేత్తకు యోగికి తేడా యేమిటి?

జ. తత్వవేత్తలు మనస్సు యొక్క గుహనుండి జన్మించెదరు. యోగులు హృదయము యొక్క గుహనుండి జన్మించెదరు. అందువలన దయచేసి మానసికమైన ప్రశ్నలకు తత్వవేత్తను సంప్రదించండి.  ఆత్మయొక్క నిజమైన తపనకు సంబంధించిన ప్రశ్నలకు యోగి సమాధానము చెప్పగలడు.

6.  ఈ పద్ధతి యొక్క మూల సూత్రము లేమిటి?

జ.  ఈ పద్ధతి ఆధ్యాత్మిక శిక్షణ ద్వారా అనంతత్వాన్ని సాధించేందుకు సహజమైన సరళమైన మార్గమును మనకు అందిస్తుంది.  ఈ పద్ధతిలో

ఇంద్రియాల కార్యకలపాలు సహజముగా క్రమబద్ధీకరింపబడి అవి వాటి మౌలిక స్థితికి తీసుకొని రావడం జరుగుతుంది. క్రిందిస్థాయి కేంద్రాలు ఉన్నతస్థాయి చేతనా కేంద్రాల అదుపులోనికి తీసుకొని రాబడును. అందువలన వాటి వక్ర కార్యకలాపములు నిలిపివేయబడతాయి. ఈ ఉన్నతస్థాయి కేంద్రాలు కూడా తమవంతుగా దివ్యకేంద్రాల అదుపులోనికి వస్తాయి. ఈ విధముగా సమస్తము దివ్యముగా తీర్చి దిద్దబడడము మొదలవుతుంది. మానవుని అస్థిత్వంలోని ఈ మార్పులన్నింటిని అత్యంత సహజ పద్ధతిలో ప్రాణాహుతి ద్వారా తీసుకొనిరావడం జరుగుతుంది. ఈ పద్ధతిలో మనస్సును క్రమపరిచే కర్తవ్యము వాస్తవానికి గురువర్యులదే గాని, అభ్యాసీది కాదు. వ్యక్తి మనస్సు విశ్వ మనస్సు స్థితికి ఎదిగినప్పుడు అది తన స్వరూపాన్ని పొంది వ్యక్తికి తగిన మార్గదర్శకత్వాన్ని యిస్తుంది. ఏదో విధంగా మన మనస్సు యొక్క అధోముఖ కార్యకలాపములను మూలము వైపు త్రిప్పగలిగితే అది నిశ్చలమైన పరమ ప్రశాంతముగా తయారౌతుంది. దివ్య వ్యక్తిత్వముగల మహా శక్తివంతుడైన వాని సహాయ సహకారముల వల్ల మాత్రమే వ్యక్తి తన మనస్సును మూలము వైపు మరలించగలడు.

7. ఈ పద్ధతిని అభ్యాసీలు వదలివేసిన ఏమైన శిక్ష వున్నదా?

జ. ఎటువంటి శిక్ష లేదు.  నేను ఒక విషయము చెబుతాను. సహకారము మాత్రము అవసరము.  ఇక్కడ ఎక్కువ త్యాగము అవసరము లేదు.

8. గృహస్థజీవితములోనున్న ఎవరైనను దీనిని ఆచరించవచ్చునా?

జ. అవును. ఇది సాధారణముగా గృహస్థులకు మాత్రమే వుద్దేశించబడింది. కాని ఇతరులు సాధన చేసి లాభము పొందవచ్చును.

9. నేను గత 8 నెలలనుండి మరియొక గురువును అనుసరించుచున్నాను.  ఆయన నాకొక మంత్రము యిచ్చినారు.
నేను దానిని మరియు మీరు చెప్పిన సాధనను కూడా ఆచరించవచ్చునా?

జ. రెండు మార్గములు వుండకూడదని నేను మీకు సూటిగా చెప్పుచున్నాను.  ఒకటి యింకొక దానితో అడ్డుపడవచ్చును.  మీరు ఒకదానిని ఆపి, ఇంకొక దానిని కొన్నాళ్ళు ఆచరించి అపుడు ఏది ఆచరించవలెనో నిశ్చయము చేసుకొనుము.  గురువుని మార్చుటకు ప్రజలు ఎందుకు విముఖత కలిగి వుంటారో నాకు అర్థము కాదు.  మన ఆధ్యాత్మిక పురోగతికొరకు గురువును  స్వీకరిస్తాము.  ఆయన మీరు కోరినది యివ్వలేనప్పుడు, మీరు యింకొకరిని వెతుకుకొనవలెను. కాని, మీరు ఆయనయందు గౌరవముంచి, మీరు కోరుకున్నది వారు

యివ్వలేకపోయినందువలన మీరు యింకొక వ్యక్తి వద్దకు వెడుతున్న విషయము వారికి చెప్పవలెను.

10. నేను యోగమును ఏ విధముగా ప్రారంభించవలెను?

జ. యోగము మీతో మొదలుకాదు. కాని భగవంతునితో మొదలవుతుంది.

11. యోగమార్గాన్ని అనుసరించినట్లైతే దుఃఖములు, ఆపదలు ఎదుర్కొనవలసి వుంటుందని కొంతమంది చెబుతారు.?

జ. ఇది తెలియని వాళ్ళు మరియు మానసిక దుర్బలత్వము కలవారి యొక్క ఆభిప్రాయము మాత్రమే. ప్రత్యక్ష ఆధారాల ప్రమాణంగా, ఆ అభిప్రాయాన్ని, మనము ఎన్నడూ ఆమోదించరాదు. పైగా, మన జీవితమంతా దీనికి త్యాగము చేసినా అది లెక్కలోనిది కాదని నేను చెబుతాను. ఎందువలననగా దానివలన మనము బాధలు, దుఃఖములతో కూడిన అనేక వందల జన్మలనుండి రక్షింపబడతాము.

12. రాజయోగ మార్గములో ముఖ్యమైన విషయము ఏమిటి?

జ. శాశ్వత సత్యప్రాప్తి పొందినవానిలో ముఖ్యమైన విషయము తన స్వశక్తి మీద నమ్మకము, మరియు విజయము సాధించుటకు వలయు శక్తి

కలుగును. ఆధ్యాత్మిక సాధనలో, మనిషికి తోడ్పడే ముఖ్యసాధనము సమత్వము. సమత్వము ప్రకృతి యొక్క లక్షణము.

13. ప్రాపంచిక సంబంధమైనవి పరిత్యజించుటయే రాజయోగము యొక్క అర్థమా మాస్టర్?

జ. ప్రాపంచిక సంబంధమైనవి వదలివేసి సంసారిక జీవనమునకు స్వస్తి చెప్పమని నేను ఎవ్వరిని ప్రేరేపించుటలేదు. కాని వాటన్నింటిని భగవంతుడు మనకు యిచ్చిన విధులుగా తలచి ఆచరించవలెను.

1. మన నిజజీవితములో గురువుతో సాయుజ్యతతో నుండుట రాజయోగము మనకు నేర్పుతుంది. ఆ నిజజీవితపు ఆమృతమును రుచి చూచినట్టు మనము దృఢ నిశ్చయము చేయగలిగినపుడు, ఏ శక్తి కూడా (మాయ లేదా ఏదైనను కాని) ఆతని నిశ్చయము నుండి పెడత్రోవ పట్టించలేవు మాయనుండి దూరముగా వుండమని చెప్పము. కాని మనము ఆ పరమాత్మతో లయమైనప్పుడు జీవితసమస్య అతి సులభముగా పరిష్కరింపబడుతుంది.

2. వేదాంతము ఆలోచనా విధానము, యోగము సాధనా విధానము, శాశ్వత సత్యప్రాప్తి తిరోగమన విధానము.

3. మార్పులేని స్థితి నిజమైన స్థితి. మానవుడు ప్రాపంచిక విషయములనుండి సుదూరముగా పోయినప్పుడు, ఆతనికి జీవన్మృతుని స్థితి కలుగుతుంది. ఆపుడు అతనికి నిద్రనుంచి మేల్కొన్న మనిషికి కల ఎలా అసత్యమైనదిగా కనపడుతుందో, ఆ విధముగా అవి అన్నియు అసత్యమైనవిగా గోచరించును. భగవంతునిలో ఎంతగా ఐక్యమవుతామనగా, మన ఎరుక కాని లేదా దైవము యొక్క ఎరుక కాని తెలియదు. ఇదియే సంపూర్ణ ఆభావ స్థితి. యోగియొక్క లక్ష్యం ప్రకృతిపై పట్టు సాధించటమే. కాని అతను పరిపూర్ణముగా భగవదైక్యము పొందినపుడే అది పూర్తిగా సాధించగలడు.

4. నిజమైన భక్తి భౌతిక, ప్రాపంచిక సంబంధమైన కోరికలకు ఆతీతంగా వుంటుంది. అది నిజమైన కోరికతో ప్రేరేపింపబడుతుంది. అది ఏవిధమైన కోరిక అనగా, ఆది తీరిన తరువాత మరొక కోరికకు తావీయక అన్ని కోర్కెలను అంతము చేయును. అది వాస్తవముగా మన స్వస్థానము యొక్క స్మృతి. అదియే మన ప్రయాణములో చివరి మజిలీ.

5. దాని మీద అనురాగమే, మరొక విధముగా సతతస్మరణమని అర్థము చెప్పవచ్చును. ఆదియే వాస్తవానికి భక్తి.

# 10. ప్రార్థన

**- శ్రీ కే.సి.నారాయణ**

(పూజ్య కె.సి.నారాయణ గారి ఆంగ్ల వ్యాసమునకు తెలుగు అనువాదము: సత్యపథము :10-1:2003)

శ్రీ రామచంద్ర రాజయోగ సాధనా విధానము గురించి తెలియ పరచబడిన చాలామంది, వారు దీనికి సిద్ధంగా లేమని, తమను తాము శుద్ధిపరచుకొంటేనే గాని ఏ సాధన కూడా ప్రారంభించలేమని నాతో చెప్పడం నా అనుభవం. అటువంటి పద్ధతికి తమను తాము అర్హులుగా చేసుకున్న తర్వాత వస్తామని కూడ చెప్పడం జరిగింది. ఇది చాలా విస్మయం కలిగించే విషయం. పూజ్య శ్రీ బాబూజీ గారు చెప్పినట్టు వీరు ఎ, బి, సి లు ప్రారంభించకుండానే డిగ్రీ పూర్తి చెయ్యాలని కోరుకొనేటటువంటి వారు. ఇదొక రకమైన అహంకారం. మరికొంత మంది ఏమంటారంటే మహా పాపులం కనుక తమకీమార్గానికి వచ్చే అర్హతలేదని, సత్సంగ్‌యొక్క వాతారణాన్ని కలుషితపరచడానికి సిద్ధపడలేమని చెబుతారు. ఇది మరొక రకమైన అహంకారం. దీనిని నిర్మూలీకరించడం అవసరం. ఈ పద్ధతిలో చేరిన కొంతమంది, తాము ఒట్టి అప్రయోజకులమని, ఇక్కడుండడానికి అర్హతలేని వారమని చెప్పుకొంటూ

తమపై తామే జాలి చూపుకొంటుంటారు.  ఇది కూడా ఇంకొకరకమైన అహంకారం.  మరికొంతమంది దీనిని గురించి ఆలోచించడానికి చాలా సమయమున్నదని ఉద్యోగ విరమణ తరువాత గాని, క్రియాశీల జీవితంనుండి తప్పుకున్న తరువాత గాని ఈ పద్ధతిని అవలంబించవచ్చునని నాతో చెప్పారు. ఇదంతా ఎందుకు వస్తుందంటే జీవితము గురించి గాని, తాముకోరుకొనే లక్ష్యంపైగాని ఒక నిర్దుష్టమైన అవగాహన లేకపోవడం వలన.

ఎక్కువమందికి జీవిత ప్రయోజనం చాలా అస్పష్టంగా వుంటుంది.  పైగా పెక్కు సందర్భాలలో బహుశా దానిని గురించిన ప్రశ్నే వుదయించివుండదు. ఇదెందుకంటే దాదాపు ఆరుమాసాల వయసు నుండి పిల్లలకు "బాబా బ్లాక్ షీప్, హేవ్‌యు ఎనీ వూల్' మొదలుకొని సారహీనమైన అనేక పాటలను, పద్యాలను కంఠస్తంగా చదివిస్తాం. జీవితవిలువలు తెలపలేని ఎన్నో అర్థరహితమైన విషయాలను వల్లె వేయడం మనకు నేర్పించారు. మనకు నేర్పబడేవిద్య అని పిలవబడేది కేవలం సాంఘిక జీవనానికి అవసరమయ్యే కొన్ని మెళుకువలను పాటించడానికి సహాయపడే విషయముల యొక్క కూడిక, తీసివేత, గుణకార, భాగహారములే తప్ప వేరు కాదు. ఇవేవి గ్రహింపులు కావు.

కేవలం జత చేయబడినవే. అంతరాంతరాలనుండి ఎంతోకొంత గ్రహించగలిగేదే నిజమైన విద్యకు అర్థం. ప్రతిఒక్కని హృదయంలోనూ భగవంతుడున్నాడనే విషయాన్ని తెలుసుకొని, సామాజికపరమైన, దైవపరమైన బాధ్యతలను నెరవేరుస్తూ, మనమంతా ఐకమత్యంతో జీవించాలనే దానిని పూర్తిగా మరచి పోయాం. మనం పెంపొందించుకొన్న సాంకేతిక నిపుణతలు, పక్షులకు, జంతువులకు కూడా వున్నాయి. పక్షులు తమ గూళ్ళను నిర్మించుకుంటాయి. కుక్కలు దొంగలను పసిగడతాయి. అవసరమయినట్టయితే ఈ రకమైన మెళుకువలను మనం కూడా నేర్చుకుంటాము. కాని మనం గ్రహించవలసిన అసలు విషయాలవి కావు. మనం సేవించే వారియొక్క లేక సేవింపుమని చెప్పబడేవాని యొక్క ఆర్థిక సమృద్ధిని పెంపొందించే ప్రయత్నంలో వుపయోగించుకొనే పశు మరియు మానవ శక్తులకన్న మనలోగల భగవత్‌శక్తిని సాధ్యమయినంత ఎక్కువగా వినియోగించుకోవాలి. మన పిల్లలకు భగవంతుని లీలల గురించిన కథలను, సాంప్రదాయక జోలపాటలను చెప్పడం పూర్తిగా మరచిపోయి ఏరకమైన నైతిక విలువలు లేని పాటలను, పద్యాలను నేర్పిస్తున్నాము.

మన పురాణ కథలు, పంచతంత్ర కథలు దాదాపుగా మరచిపోయి వాటి స్థానంలో మన పిల్లల ఏకాగ్రతను ""రిచే రిచ్ టాప్ క్యాట్స్" ఆకర్షిస్తున్నాయి. బాల్యంలో సరయిన మార్గదర్శకత్వం కొరవడడమే జీవితానికి పరమార్థం లేకుండా పోవడానికి మూలకారణం. తరువాత ఎంత యోచించిననూ భ్రమకు లోనై విషయవాంఛల మాయా జాలంలో చిక్కుకుపోతారు. జీవిత లక్ష్యం గురించి లేత వయసులో ముందుగానే నేర్పించాలి, కాని దానికి విరుద్ధంగా చదువులో మొట్టమొదటివానిగా వుండాలని, ఆటల్లో మొట్టమొదటివానిగా వుండాలని, తిండిలో కూడా మొదటివానిగానే వుండాలని పిల్లలకు బోధించడం జరుగుతున్నది. ఎదుటి వారి పట్ల ఐకమత్యభావము, సుహృద్భావము కలిగివుండడానికి బదులుగా అసూయ, దురాశ, ద్వేష భావములు తప్పనిసరిగా కలిగించే తారతమ్య భావన, పోటీ తత్వములు పసిప్రాయమునుండే నేర్పించడం చాలా దురదృష్టకరం. నేటి జీవన విలువలు క్షీణించడానికిదే బీజం. పూర్వకాలంలో సహకారము, సహృద్భావము జీవితపు విలువలుగా బోధింపబడి వుండక పోయినట్లయితే మానవ నాగరికత ఈ మేరకు పురోగమించి వుండక పోవును. జాగ్రత్తగా పెంచి పరిరక్షింపబడిన మన ముందటి తరముల నైతిక విలువలు వాటియొక్క ఆధారమును కోల్పోయి, నేడు చంపు, కాల్చు, అసూయ అనే పదాలు చోటు

చేసుకున్నాయి.  దీనిని బట్టి మనము ఏమేరకు దిగజారిపోయామో ఎవరికి వారే అంచనా వేసుకొనవచ్చును. బాల్యంనుండీ అశ్లీలత, హింస నేర్పబడు తున్నాయి. పైగా ఆధునిక ప్రచార సాధనములు (దృశ్య, శ్రవణ రంగములందు సాధించిన గొప్ప పురోభివృద్ధికి కృతజ్ఞతలు) మరియు ప్రచారములు మానవ నాగరికతకు, సంస్కృతికి తిరిగి బాగు చేసుకోలేనంతటి నష్టాన్ని కలిగిస్తున్నాయి. దీనిలోని అతి హాస్యాస్పదమైన విషయమేమంటే మన సంస్కృతిని, సాంప్రదాయాన్ని పదిలపరచుకోమని చెప్పడం.  మానవ జీవితం యొక్క లక్ష్యాన్ని తెలుసుకోవడం నేటి అవసరం.

శ్రీ రామచంద్ర రాజయోగ పద్ధతిలో ప్రార్థన “ఓ ప్రభూ! మానవ జీవనమునకు నీవే యదార్థ లక్ష్యము'' అనే వివరణతో ప్రారంభమవుతుంది.  అంటే మానవ మరియు పశుపరమైన శక్తియుక్తుల ద్వారా కూడబెట్టుకొనే వ్యక్తియొక్క ఆర్థిక విలువలవైపు పూర్తిగా పురోగమించే విధంగా మన పాఠశాలలు, కళాశాలలు నిర్దేశించిన లక్ష్యాలు ఒకడు తనకైతాను నిర్దేశించుకొనవలసిన లక్ష్యాలు కావని అర్థము చేసుకోవాలి. అర్థ(ఆర్థిక) మరియు కామ (సుఖసంతోషాలు)ములు కష్టపడి సాధించతగ్గ

విలువైన లక్ష్యములు కావు. అవి వ్యక్తిగత సామర్థ్యాన్ని బట్టి ఏదోవిధంగా సమకూరుతూనే వుంటాయి.

ఇంటిలో ఎంత కష్టపడి చదివినా ప్రత్యేక బోధకులతోను, ప్రత్యేక బోధనాతరగతులలోనూ ఎంతగా ప్రయత్నించినాకూడా తమ పిల్లలు జాతీయ విద్యా సంస్థలనుండి ఐ.ఐ.టి ఇంజనీర్లూ, ఎం.బి.బి.ఎస్ డాక్టర్లు కావడం జరిగేపని కాదని తెలుసుండికూడా తమ పిల్లలను ఆవిధంగా చూడాలనుకొనే తలిదండ్రులయొక్క దురాశ విస్మయం కలిగిస్తుంది. మనుష్యుల శక్తి సామర్థ్యాలు వేరువేరుగా వుంటాయన్న ప్రాధమిక పరిజ్ఞానము వారికి లేదు. దురాశ వారి ఇంగిత జ్ఞానాన్ని అధిగమించి పిల్లలను అమితమైన, అనివార్యమైన శ్రమకు గురిచేస్తున్నారు. ఏ యితర విలువలను మనం తెలుసుకోలేనంతగా బాల్యంలో మనకు బోధించిన ఈ విలువలధిగమించాయి. కేవలం జీవనోపాధిని సంపాదించుకోవడమే జీవితం కాదు. దానికి చేయవలసిన యితర కార్యములు కలవు. పశువాంఛలను (కామం) తృప్తిపరచవలసిన అవసరం, మన కోరికలనూ, అవసరాలనూ తృప్తి పరచడానికి డబ్బు (అర్థ) సంపాదించవలసిన అవసరం, ఇవన్నీ ముఖ్య విషయము కాదు. వాటికి మనము అనుసరించు పద్ధతులు యెట్టివనునది ముఖ్యము. ఆ పద్ధతి ధర్మమై

వుండాలికాని అధర్మం కాదు.  నేడు అర్థకామాలను తృప్తిపరచడానికి ఏ పద్ధతిని అవలంబించినా సబబే అవుతుంది. అక్కడే అసంతృప్తి ప్రారంభమవుతుంది కనుక పోరాటము, విరోధము పెరగడానికి కారణమవుతుంది.  ఈ అంతము చేసుకొను జీవన విధానంనుండి పవిత్రమైన జీవన విధానానికవకాశం కలిగించాలి.  ధర్మమనగా మనువుగాని ఏ ఆధునిక మనువుగాని నిర్వచించినది గాదు.  అన్ని పరిస్థితులలోనూ సమతుల్యం పాటించడమే ధర్మం. ప్రకృతితో సమన్వయం పాటించడమే ధర్మం. జీవావరణంలో సమతుల్యం పాటించడం ధర్మం.  అన్ని జీవులను, మనుగడను గౌరవించడం ధర్మం.  జీవితము అశాశ్వతమన్న సత్యాన్ని గ్రహించి "మనం జీవితం ప్రారంభించిననాటికన్నా ప్రపంచాన్ని మరికొంచెం అందంగా విడిచిపెడదాం" అనే సిద్ధాంతానికి అనుగుణంగా జీవించడం ధర్మం.  మాస్టర్‌ను లక్ష్యంగా తెలుసుకోవడమంటే ఏదో ఒక దేవుణ్ణి ఎక్కడో దూరంగా వున్న స్వర్గంలో వెతకడంకాదు. వ్యక్తిగత, సామాజిక, వ్యక్తిగతాతీత జీవితాలలో ప్రతిక్షణము ఐకమత్యము వైపునకు నడిపించే ఆయనను మన హృదయకుహరములో అనుభవించుట, మానవ నాగరికత పురోగమిస్తున్న కాలంలో ఎన్నో సాంఘిక, సామాజిక విలువలు వృద్ధి పొందాయి.  అటువంటిదే భాతృప్రేమ ఒకటి.  కాని భగవదిచ్ఛను పరిగణనలోనికి తీసుకోకుండ పరాకాష్టకు

తీసుకొనిపోవడం వినాశకరమౌతుంది. అందరి మంచిని కోరేది కనుక లక్ష్మణుని, భరతుని విషయంలో భాతృప్రేమ నీరాజనమిస్తే, కుంభకర్ణుని విషయంలో అలాకాకుండా దండనకు గురిచేసింది. భగవంతునకు (అందరి మంచికి), వ్యక్తిగత తృప్తికీ మధ్య భగవంతునికే ప్రాధాన్యమివ్వాలి. అదేవిధంగా స్నేహితునిపట్ల విధేయత (భగవదేచ్ఛకు విరుద్ధంగా దుర్యోధనుని పట్ల కర్ణుని అంకిత భావం), రాజుపట్ల విధేయత (భగవంతుని పక్షానికి వ్యతిరేకంగా వర్తించిన కృపుడు, ద్రోణుని విషయంలో) సత్యవ్రతుడు (ధర్మ పక్షానికి వ్యతిరేకంగా నిలచిన భీష్ముని విషయంలోనూ) వీరంతాకూడ శిక్షకు గురయ్యారు. శ్రీ కృష్ణుడు యుద్ధం నివారించేటందుకు అన్నదమ్ముల మధ్య ఏదోవిధంగా సర్దుబాటుకోసం ప్రయత్నించాడు. ఆయన శాంతిని కోరుకున్నాడు. మహాభారతం నాటి అతిరథమహారథులంతా వారివారి జీవిత విలువల పేరుమీద గొప్ప తప్పిదం చేశారు కనుక నాశనమయిపోయారు. జీవితానికర్థం జీవించడం, అందరినీ ప్రేమించడమే. ""ఇతరులలో పవిత్రభావము, ప్రేమ, భక్తి మొలకెత్తునట్లు నీ జీవిత వ్యవహారములనుత్తమముగా మలచు కొనుము'' అని దీనిని మన గురుదేవులు పూజ్య బాబూజీ గారు అత్యుత్తమంగా వ్యక్తీకరించారు. అటువంటి లక్ష్యాన్ని మనం పొందిన తరువాతే గురుదేవులతో మనం ఐక్యం పొందామనే భావన

వాస్తవమౌతుంది. ఈ విశాల విశ్వం భగవంతునియొక్క భౌతికపరమైన సృష్టి. దీనిని ప్రేమించి, అనుభవించవలసి వుంటుంది. అదే ఆనందం, అదే సంతోషం, అదే శాంతి. మన వ్యక్తిగత అస్థిత్వమే మనలని ఈ విశ్వంనుండి వేరుపరుస్తుంది. ఈ వ్యక్తిత్వమనునదొక భ్రమ. వ్యక్తిగతంగా వుండేవి ఏవీలేవు అన్నీ కూడ ఒకదానిపై ఒకటి పరస్పరం ఆధాపడి జీవించేవే. పరస్పరాధారంనుండి ఎవడైనా తప్పించుకోవడానికి ప్రయత్నించినట్లయితే వాడు రాక్షసునిగా మారుతాడు. అటువంటి వేర్పాటుకు రాక్షసులు సమర్థులు కారు కనుక చివరకు నశిస్తారు. వ్యక్తి స్వాతంత్ర్యం పేరుమీద ఆధునిక స్త్రీ, పురుషులు అరువుతెచ్చుకున్న వారివారి విలువలు కృత్రిమమైనవి. మన జీవితాలు సంతోషంగా వుండటానికి, ఎదుటివారిని సంతోషపరచడానికి, మనలను మనం భగవంతునికి అర్పించుకోవడమవసరం.

భగవంతునికి లోబడకుండా మనలను అడ్డుకొనేదేమిటి. అవి మన యొక్క స్వాతిశయము, స్వార్థము. ఎప్పుడయితే స్వార్థం పరార్థాన్ని అధిగమిస్తుందో అప్పుడే జీవిత సమస్యలు చిక్కుల్లో పడతాయి. కామము, క్రోధము మొదలగు మూల ప్రవృత్తులుండడం నిజం. మనం సృష్టించుకున్న లోభ, మోహ, అహంకారాలు కూడా వున్నాయి. ఈ

తరువాత మూడింటిని సమూలంగా నిర్మూలించలేక పోయినా సాధ్యమయినంతమేర తగ్గించుకోవడమవసరం. మూల ప్రవృత్తులయిన కామ, క్రోధాలను మితపరచుకోవాలి ముఖ్యంగా మనం వీటినెందుకు పాటించలేకపోతున్నామంటే మనం కోరికలకు బానిసలం కనుక. ఇక్కడ పేర్కొనబడిన కోరికలకు, ప్రేరణలకు గల వ్యత్యాసాన్ని దయచేసి గమనించగలరు. ప్రవృత్తులు, ప్రేరణలు నిర్మూలింపబడవు. నాగరికత అంటే మూల ప్రవృత్తులకు ఉదాత్తత మరియు మితత్వాలు కనుగొనడమే. అన్ని సాంఘికాచారములు, కట్టుబాట్లు ఈ దిశగానే పురోగమిస్తున్నాయి. మనం మన కోరికలకు బానిసలమన్న నిజాన్ని తప్పక అంగీకరించాలి. మనయొక్క తృష్ణలు, వాంఛలు, కోరికలు చాలా సహజమైనవి కనుక వాటిని తీర్చుకోవాలని మనం ఎల్లప్పుడూ సమర్థించుకోచూస్తాము. మనయొక్క స్వార్థం మూలంగా ఈ నిరాకరణ పుడుతుంది. ఇతరులయొక్క అభిప్రాయాలను గౌరవించడం కూడా త్యాగంగా పరిగణింపబడుతున్నది. ఈ త్యాగమనే మాట వ్యక్తులయొక్క నిఘంటువులనుండి దాదాపుగా తొలగింపబడినది. “మేము మా ఆత్మోన్నతికి ప్రతిబంధకములైన కోరికలకు యింకనూ బానిసలమై యున్నాము” అన్న ప్రార్థనయొక్క రెండవ వాక్యములో శ్రీ రామచంద్రజీ మహారాజ్ దీనిని ఆధారముగా జేసికున్నారు. ""మా కోరికలకు మేము

బానిసల'' మనే స్థితినుండి బయటపడే ఆశను ""ఇంకనూ'' అనే పదం సూచిస్తున్నది. ఇది మనం ఆయనకు వినమ్రులమై వుండి సంతోషంగా జీవించాలని సూచిస్తున్నది. ఎప్పుడయితే స్వార్థం ప్రబలుతుందో దాని ఫలితం పోరాటము, విరోధము అవుతుంది. మనమెప్పుడయితే భగవంతుని కొరకు పని చేస్తామో ఐకమత్యమొక్కటే నిలుస్తుంది.

"కోరికలకు బానిసల"మన్న ఎరుక మనకు కలగడంతోటే ప్రార్థన పూర్తి కాలేదు. ఈ స్థితి మనలను అంగవైకల్యావస్థలో పడవెయ్యడం వలన మనం మనయొక్క యాత్రలో పురోగమించలేక పోతున్నామని మనకు తెలుసునని కూడా నిర్వచిస్తున్నది. స్వార్థం నామమాత్రపు స్థితికి తగ్గనిదే, విశ్వ ప్రయోజనం ప్రబలంకానిదే మనం మన లక్ష్యం కొరకు పురోగమించడం ఆటంకపరచబడుతుంది. వ్యక్తిగత శాంతితో పోల్చుకున్నట్లయితే విశ్వశాంతి యొక్క ఆవశ్యకత అద్వితీయమైనది. ఆయనయొక్క "సత్యోదయము" అనే పుస్తకములో శ్రీ రామచంద్రజీ మహారాజ్ ఈ విషయాన్ని స్పష్టపరచి, విశ్వశాంతిని రాజకీయ నిర్ణయాలద్వారా సాధించాలనుకొనే ప్రయత్నాన్ని త్రోసిపుచ్చి వ్యక్తిగతశాంతి ఒక్కటే విశ్వశాంతికి దోహదపడుతుందని నొక్కి వక్కాణించారు. ఆధ్యాత్మికంగా వున్నతి పొందినవారు మాత్రమే శాంతితో

జీవించగలరు కనుక ఆ దిశగానే ప్రయత్నం జరగాలి. మనం మన కోరికలకు బానిసలమవడం వలన (మన తృష్ణలు, అవసరాలు, ఆశల ద్వారా పుట్టినవి) ఇవన్నీకూడా ఆధ్యాత్మికోన్నతికి అడ్డంకులే. మనం చెడ్డవని భావించేవి, మంచివని భావించేవి కూడా వదిలి వెయ్యాలి. దీనర్థమేమంటే మొత్తం సంస్కారాలన్నీకూడ ప్రక్షాళన కావింపబడాలని. ఈ విషయంలో మన అసమర్థత సుస్పష్టం. మనం చేపట్టే ఏ పద్ధతి అయినా (గుడిగోపురాలు నిర్మించడం, యాత్రికుల సౌకర్యార్థం ధర్మసత్రముల నేర్పాటు చెయ్యడం, యజ్ఞయాగాదులు నిర్వహించడం, దానధర్మాలలో పాలుపంచుకోవడం, భగవత్‌తత్వము యొక్క వాస్తవ స్వభావాన్ని, ఆత్మతత్వాన్ని తెలుసుకోవడంకొరకు పూర్తిగా అంకితమవడం) ఇవన్నీ కూడా వాటి వాటి సంస్కారాల నేర్పరుస్తాయి. “సర్వధర్మాన్ పరిత్యజ్” అని ఈ విషయాన్నే భగవద్గీతలో శ్రీకృష్ణభగవానుడు ఉద్ఘాటించడం జరిగింది. కర్మయోగ, జ్ఞానయోగ మరియు భక్తియోగములు నిష్ప్రయోజనములు. పూర్తి అంకిత భావముతో భగవంతునకు మన జీవితములను సంపూర్ణముగా సమర్పించుకొన్నప్పుడే అది మనలను ఈ నిస్సహాయస్థితినుండి బయటపడవేస్తుంది. కాని అప్పుడు మనమే దైవానికి పూర్తి శరణాగతులమవ్వాలి. ఆయన మన ఇష్టదైవమా, ఆయన మన కుల దైవమా, ఆయన అగ్నియా, ఆయన వాయువా, ఆయన

ఇంద్రుడా? "కస్మై దేవ హవిష విదేమ?" దీనికి మన సాంప్రదాయమేం చెబుతుందటే 1. అందరి దేవుళ్ళవెనుకనున్న దైవము 2. నీవు ఎంచుకొన్న దైవము. ఈ రెండింటిలోనూ ఏదీ వాస్తవమైనది కాదు. మన సమస్యలను అర్థం చేసుకోలిగే వాడు, ఇక్కడే వుంటూ జీవితంలో మనమనుభవించే అన్నింటినీ అనుభవించినవాడు, మననుండి ఏమీకోరనివాడు, అన్నిటినీ ఇవ్వడానికి సిద్ధపడేవాడు అయిన దైవమును మనము సులువుగా దరిచేరగలము. ఆయనకు మనలను మనం సమర్పించుకొన్నప్పుడు మాత్రమే ఆయనతో వుంటాము. ఆయనకు మనం యివ్వగలిగేదేమీలేదు. యజ్ఞ ఫలాన్నేదో ఒక దైవానికర్పించడమన్న ప్రశ్నే వుదయించదు. మనకిచ్చేవాడు ఆయనే. మనం దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా వున్నట్టయితే ఆయన మనకు ప్రాణాహుతినిస్తారు. అటువంటి దైవాన్ని మనం ప్రార్థించాలి. పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారి ప్రార్థనలోని ఆఖరి భాగం యిలా చెబుతున్నది. భగవంతుడే మన వునికికి శక్తినిచ్చేవాడని, అయనే మన నిజమైన మార్గదర్శకుడనే విషయాన్నర్థం చేసుకోవడమవసరం. మన ఉనికిని గురించి మనకు మనదైన స్వంత సమస్యలు మరియు పరిష్కారాలున్నాయని భావిస్తాము కనుక మన జీవితముయొక్క ప్రతి దశలోనూ సమస్యలు, అడ్డంకులు వున్నాయి. దివ్యత్వము తనకు

తానుగా మన ద్వారా వ్యక్తీకరింపబడిన తక్షణం ఈ భ్రమలు తొలగి మనమంతా పరిపూర్ణంగాను, కలిసికట్టుగాను దైవలీలల్లో పాల్గొంటాము. సుదూరమైన స్వర్గంలో లక్ష్యం గురించి ఆలోచించడం కష్టమైన పని. హృదయ కుహరంలో అనుభూతి చెందడం సహజము మరియు వాస్తవము. వివిధ భౌగోళిక ప్రదేశములలో భగవంతునిచే నిర్వహింపబడిన గొప్ప లీలలపై ధ్యానించి, అటువంటి దివ్య లీలల గురించి వాటి గొప్పతనం గురించి చెప్పివొప్పింపజేయడం వివిధ మతాల, నమ్మకాల మధ్య కలహాలకు హేతువవుతుంది. ఆయనను సృష్టికారకుడుగాను, స్థితి కారకుడు గాను, లయకారకుడుగాను (సృష్టి, స్థితి, లయ) తెలిసికోవడం కష్టం. ఆయనను మన హృదయంలో అనుభూతి చెందడం సహజంగాను, సులభంగాను వుంటుంది. ఆయన తనంతట తానుగా దివ్యజ్యోతి రూపంలో వ్యక్తమవుతారు. ఆ జ్యోతి మన అవగాహనకు అతీతమైనది అయినను వాస్తవమైనది. ఇది కాంతిమత్వములేని కాంతి. ఇది వెలుగులేని కాంతి. ఇది సహజమైనది, ఉపశమనము కలుగజేయునది, మనలో ఒకటి. అటువంటి దివ్యత్వమునకు (గురుదేవులు) నీవే మా లక్ష్యమని నొక్కి చెబుతూ "ఆ స్థితికి మమ్ము గొనిపోవుటకు నీవే ఏకైక దైవము శక్తివి" అని ప్రార్థిస్తాము. ప్రార్థనయొక్క మొదటి వాక్యంలో గురుదేవులను లక్ష్యంగా నిర్దేశించుకొన్న

మన స్థితి ప్రార్థనయొక్క చివరి భాగంలో గురుదేవులకు పూర్తి శరణాగతుడయిన ఈ స్థితి మొత్తం సాధనను సంగ్రహంగా నిర్వచిస్తుంది. కనుక ప్రార్థన నిరంతరాయమైనదిగా వుండాలి. సతతస్మరణ అంటే ప్రార్థనాస్థితి యొక్క ఎరుక తప్ప వేరుకాదు. "నీవు ప్రార్థన (వినమ్రుడవై) చేయాలని ప్రార్థన (అర్థించు) చేయుము మరియు ప్రార్థన (లోబడివుండాలని) ఎడతెగక కొనసాగాలని, నిరంతరం ప్రార్థిస్తూనే వుండుము (సతతస్మరణ)". ఇదియే మనము ఆచరించి ఇతరులను కూడ ఆచరించమని చెప్పవలసిన సరియైన సలహా.

* * *

**(అనువాదకుడు: శ్రీ యం.వెంకట రత్నం, కాకినాడ)**

## INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
## HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at "IMPERIENCE" training centre. Those who are interested may contact over telephone or log onto our website www.sriramchandra**.in** for registrations.

**IMPERENCE**
**Centre for research and Training in**
**Pranahuti Aided Meditation**
5th Floor, Laxmi Paza, Entrenchment Road,
East Marredpally, Secunderabad – 500 026
Ph: 040 - 27731223

Spirituality ends in Divinity, and Divinity ends in its Real Essence. Man after liberation gains nearness to God; and enters into a sphere where even Silence is silent. Liberation in body is also a chapter in spirituality. Material science cannot explain further after matter is left out. Spirituality is a sort of feeling or consciousness of the Highest. It is the doorway to enter into Divinity pure and simple i.e. the Highest Evenness all along. In comparison to Reality, we are but a drop in the ocean of Almighty and somehow we should try to become a river from the drop.

- Pujya Sri Ramchandraji Maharaj